Regd No. H. 40 / M. 38

గోలకొండపత్రిక

1-2522 ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౪ చిత్రభాను మార్గశిర బ॥ ౧౩ (౧౯౪౨-౧౩-౧౨ఫ.) సోమవారము ● సంచిక ౯౭

చైనావారి విజయములు.

బ్రిటిషువారు సర్టీని ఆక్రమించుట

ఇండియా

[illegible]

బర్మాలో

[illegible]

చైనా

[illegible]

సింహళము

సింహళద్వీపమునకు బ్రిటిషుసేనల అధిపతి [illegible]

పసిఫిక్ ప్రదేశము

[illegible]

లిబియా

[illegible]

టూనిసియా

[illegible]

([illegible] పేజీ చూడుడు)

గోలకొండపత్రిక

చిత్రభాను సం॥ర మార్గశిర బ॥ ౧౩ సోమవారము

విశిష్ట జాతి

సనాతనులేమన్నా నరే, ఎట్లుదూషించినను పర్వాలేదు, అంటరానితనము హిందూమతమునకు ఘోరమగు కళంకమని చెప్పటలో తప్పులేదు. ఈ అంటరానితనానికి ఒక నియమము, ఒక తర్కము, ఒక న్యాయము, కానరాదు. హిందూమతములోచేరిన వారినే అంటరు. వారే పరమతాలలో చేరితే అంటుదురు. ఊరిలోఉండే వీధిలోఅంటరు. రైళ్ళలో, మిల్లులలో, కర్మాగారాలలో అంటుదురు. నాస్తికులని పాషండులని నిర్గ్రంథులని, నానావిధములుగా దూషించిన జైనులను, బౌద్ధులను అంటుదురు. తమ దేవతలనే పరమభక్తితో గొలుచువారిని దేవతాసదనముల అవరణములోనికి కూడా రానియ్యరు. హిందువుల ఈచర్యలను ఒక దుష్కర్మగా పరిగణింపవలెను. ఆకర్మఫలమును అనుభవించుచూ వచ్చినారు. పరమతాలలోనికి కోట్లకొలది హిందువులు చేరిపోవుటకు ఈ అంటరానితన మొక ముఖ్యకారణము. ఇప్పటికైనా హిందూసమాజము తనభావములను సంస్కరించుకొనరావాలె సంస్కారుల ప్రయత్నాలకు కావలసినన్ని ప్రతిఘటనలు, సంఘములో ముఖ్య, విశేషముగా కానవచ్చుచున్నవి.

అంటరానివారు కొద్దిగా మేలుకొనుచున్నారు. కాని వారికి నాయకులు మంచివారెచ్చటను లభించలేదు- స్వార్థరహితులగు నాయకులెచ్చటను కానరారు. గొప్పసంఘసంచలనము కలిగించు మహానాయకులెచ్చటనులేరు- గొప్పపదవులకు ఎక్కబెట్టుకొని పనిచేయువారే కానవచ్చుచున్నారు. వారినాయకులలో ఎంతటి భిన్నత్వము కానవచ్చుచున్నదో వారి భావములలోను అంతటి భిన్నత్వము కానవచ్చుచున్నది. అసలు పేరుపైననే తగవులాడుకొనుచున్నారు-మహాత్మాగాంధీగారు అంటరానివారికి హరిజనులు అని పేరుపెట్టిరి. అది బాగాలేదను అభిప్రాయము సంఘనాయకులలో కానవచ్చుచున్నది. కొందరు ఆదిహిందువులనినారు. అందు హిందూపదమున్నదని దానిన్నిత్యజింపవలెనని మరికొందరు. నిమ్నజాతులు, పస్తభాగం వారు, నిరుద్ధులు, డిప్రెస్డుఅనియు ఏమేమో పేరులు పెట్టుకొన్నారు. తుదకిప్పుడు కొందరు షెడ్యూల్డు జాతివారు అనియు పేరుపెట్టుకొన్నారు.

ఏపేరుపెట్టుకొంటే యేమికాని యీ షెడ్యూల్డుజాతి నాయకులు చేసేపనియే మనకు ప్రధానము, ఇంతవరకు హైదరాబాదురాష్ట్రములోకాని బ్రిటిషిండియాలోకాని ఈనాయకులు నగరాలలోనే ఆత్మప్రచారం చేసుకొనుచూవచ్చినారు. పల్లెలలో సంచారముచేసి పల్లెలలోని స్వజనులను ఉద్ధరించినదిలేదు. ఈరాష్ట్రములో షెడ్యూల్డు లేక అంటరానిజాతిలో రకరకజాతులున్నవి- ఈరకజాతుల కున్నూ మేమేనాయకులము మేమే నాయకులము అని హైదరాబాదు సికింద్రాబాదు నగరాలలోని నాయకులే తగవులాడుచు వచ్చినారు- తిరువాన్కూరు కొచ్చిను సంస్థానాలలో ఇదే అంటరానిజాతిలో ౩౯౦ తెగలున్నవి. అట్టి ప్రాంతాలలోని తిరువాన్కూరు సంస్థానములో అంటరానితనము పేరుకు దుర్లభంబామాయమైపోయెను. ఇంతఘనకార్యాన్ని షెడ్యూల్డునాయకులే చేసిరా? లేదు- మహాత్మాగాంధీ, ఠక్కర్ బాబా గారి ప్రయత్నాల ఫలితంగా సర్ సీ. పీ.గారి సానుభూతి, మహారాణి, మహారాజు దయాఫలితంగా అంతపని జరిగింది. ఇందూరు సంస్థానములోకూడా హరిజనులకు దేవాలయప్రవేశం కలిగెను- అది షెడ్యూల్డులేక డిప్రెస్డునాయకుల సేవాఫలితమా? కాదు. ఇటీవల అమెరికాకు ప్రయాణంచేసిన యువమహారాజులుంగారి మహౌదార్యఫలితంగా అది జరిగెను- రాజశాసనం అయినప్పుడు పైయుభయసంస్థానాలలో ప్రళయం జరిగెనా? చీమ చిటుక్కుమనలేదు- హైదరాబాదులోను అట్టిశాసనం చేయించుటకై షెడ్యూల్డు, డిప్రెస్డు నాయకులు ప్రయత్నించుచున్నారు- పోనీ వద్దులెండి- సర్కారీ బావులలో సర్కారీ పాఠశాలలలో షెడ్యూల్డు బాలురకు ప్రవేశం ఉందా! అంతమాత్రమైనా ప్రయత్నం చేసినారా? చేయకుంటే ఏమిచేసినట్లు?

గ్రామాలసంగతి వీరికి తెలియునా? ఎట్టిచూస్పించెదానిలో వీరు విజయం పొందినారా? ఆంధ్రమహాసభవారు చేసినంత కృషియైనా చేసినారా! నగరాలలోని షెడ్యూల్డు జాతులవా రెందరు అప్పులపాలైనారో విచారించుకొన్నారా? అప్పులు తీసుకొన్నవారు ఎంతెంత వడ్డీయిచ్చుకొనుచున్నారో తెలుసునా? తెలియకుంటే ఈనాయకులు తెలుసుకొనవలసియుండును-

"మేము హిందువులముకాము" అను ప్రచారంచేయడం ఈమధ్య ఒక ముఖ్య ప్రచారమైనది- అయితేయేమికాకపోతే యేమి వారికి రానున్న శాసనసభలో ౫ సీట్లు దొరుకును- ఆసీట్లకు సికింద్రాబాదు హైదరాబాదునాయకులే నియుక్తులుకావచ్చును- ఈషెడ్యూల్డు సంఘానికి ఎన్నికలేమైనా ఉంటేకదా! దానికి వీరేమైనా ఆందోళనచేస్తారా? ఏంపని? ఎందకాళ్ళిమ! మాబాప్ ప్రభుత్వం నాయకుల కంఠశోషను గుర్తించకుండా ఉంటుందా? వారిలోని ఘనులను వరుకొని శాసనసభలో కూర్చోబెట్టుతుంది-

"మేము హిందువులముకాము" అని అంటే ఎవరిని బెదరించినట్లు? ఆత్మాభిమానములేని హిందూసంఘము భయపడుతుందా? నీ అటయే బాగాలేదంటే కొత్తచీర కట్టుకవస్తా అన్నట్లు సనాతనులు మీగాలియే మాకు తగులరాదదు అని అంటే షెడ్యూల్డునాయకులు మాకూమీకూ పొత్తుకుదురదు- మేము విడాకులు పొందినాము అని అంటారు- రోగి ఆదేకోరినాడు వైద్యుడదే సెలవుపెట్టినాడు-

మీరు హిందువులుకారు- అయితే మరెవ్వరు? మీకు మతములేదా! మీరు ఏమతములో కలిసిపోతారు- దేనిలోను కలువక వేరుమతం స్థాపించుతాముఅని అంటారు. మీలో ఇంతవరకు శాసనసభలకు, కార్పొరేషనులకు, విద్యావదవులకు పోరుకులాడే నాయకులే ఉత్పత్తియైనారుకాని మతస్థాపకులు, దయానంద, జనవేశ్వర; నానకువంటి మతోద్ధారకులు ఇంతవరకు పుట్టలేదు- అయినా మీరేయీపని నిర్వహించవలెనంటే మీరు నగరాలలో తెక్కర్లుఇస్తే ఈపని నెరవేరదు- గ్రామాలలో నిరంతరం సంచారంచేయవలెను సర్వసంగ పరిత్యాగులై పనిచేయవలెను- మొదట రకరక ఉపశాఖలను ఒకటిగా చేయవలెను- వారిలో విద్యాసాంఘికాభివృద్ధి కలిగింపవలెను- మురికితనము, మురళీతనము మూఢ విశ్వాసములు మూఢాచారములు, మూఢనత్వము, అను పంచమురాక్షసలను తమ సంఘమునుండి తొలగించవలెను. అప్పుడేవీరు నిజమైన నాయకులగుదురు- అప్పుడే వీరిమాటకు విలువయుండును-

---

ధాన్యంనిర్బంధం ఎత్తివేసినారు

హైదరాబాదురాష్ట్రములో ఒకగ్రామము నుండి మరొకగ్రామానికి ఒకజిల్లానుండి మరొకజిల్లాకు ధాన్యములను తీసుకొని పోవుటకై కంట్రోలుపెట్టు మున్నగు కొన్నికట్టుబాట్లు ఏర్పాటై యుండెను. ప్రభుత్వము వారు ఈపద్ధతిలోని ఇబ్బందులను గమనించి యీక్రిందివిధముగా ఆజ్ఞాపించినారు.

"ఒకజిల్లానుండి మరొకజిల్లాకు జిల్లాల నుండి హైదరాబాదుకు జొన్నలు బియ్యము మరి యితర ధాన్యాలు తీసుకొనిపోవుటలో జిల్లాలలో ఏనిర్బంధాలు ఏర్పాటై యుండెనో అవన్నియూ ఎత్తివేయబడినవి. వ్యాపారులు ఇకపైన నిరాటంకముగా ఒక జిల్లానుండి మరొకజిల్లాకు మరి హైదరాబాదుకు తీసికొని పోవచ్చును- అయితే రాయచూరుజిల్లానుండి మాత్రము తిండిధాన్యాలు కంట్రోలుపెట్టబడినవి బయటికి తీసుకొనిపోరాదు-గుల్బర్గా ధాన్యం కేవలం రాయచూరుకుమాత్రం తీసుకొని పోవచ్చును-ఎందుకంటే యీరెండు జిల్లాలలో ధాన్యంతక్కువగా పండినది-

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయం 'విందు'

౧-౧-౪౩ తారీఖు భాషానిలయపక్షమున శాలికి ఉన్నతపాఠశాలాభవనమున 'విందు' ఏర్పాటుచేయబడినది- అందు ౩౫౦కి పైగా అతిథులు పాల్గొనిరి, శ్రీయుత రాంకిమిందియుండిరి- పాఠశాలకు పక్కతోటలో సామియానా వేయబడి భోజనమునకుపూర్వము చక్కని మిత్రసమ్మేళనము జరిగినది-ఆప్రేము కొంతసారస్వత గోష్ఠియు; గానము జరిగెను-గోష్ఠిలోవిద్వాన్ శే. నరసింహాచార్యులుగారు పద్యములుచదివిరి- భాస్కరరావుగారు కథానికను,లో-శంకరనారాయణరావుగారు ఏకాంకికను, రామనర్సుగారు హాస్యప్రసంగమును చేసి, శ్రోతలను ముగ్ధులుగ చేసిరైరి- జగదీశయ్యగారిపుత్రిక మిక్కిలి మధురముగా గానము చేసి ఆనందపరచెను-౧౨-౩౦ వరకు భోజనాలు జరిగెను-తరువాత ౨-౩౦ నుండి కార్యక్రమము మొదలాయెను. మహాశివరాత్రి పాటలను, రెడ్డి బాలికల వసతిగృహబాలికలచే రెండు ప్రహసనములును జరిగినవి- కుప్పా వీరరాఘవశాస్త్రిగారిచే "మానవత్వ భేదము" వారిచే బహు రంజకముగా జరిగినవిష్కృతు, 'విందు ప్రయత్నమునదోహదమైన ఆర్థిక సంస్థలను, అందరు మహాశయులను కార్యదర్శులభినందించెను ఈనాటి విందులో కార్యక్రమము అత్యంతాకర్షకముగా నుండుటను భోజనమునకుముందు టీఅఫ్ పార్టీయము, హరికథలు పిదప చెముకుబాలయు మిక్కిలి తోడ్పడినవి దరిగొల్లవారు గూడ యుండుటచే దగినఉత్సాహముతో ఆటలలో పాల్గొని విందు జయప్రదమగుటకు సాయపడిరి- విశేషార్థులుగ రాజ- శ్రీ కట్టమూరెడ్డిగారు, శ్రీమాడపాటి హనుమంతరావుగారు ఆధ్యక్షతవహించి సంస్థాధ్యక్షులు, ఆంధ్రులగు ఇతర గొప్ప యుద్యోగస్థులు గూడపాల్గొని తమ సానుభూతి కనబరిచిరి- ప్రహసనమున పాల్గొన్న రెడ్డి బాలికల శ్రీ గాదేపల్లి జగన్నాథరావుగారు కానుక బహుమతినిచ్చుటకు వాగ్దానముచేసిరి

... ...

గుల్బర్గాలో హిందూమహాసభ పనిచెయ్యుటకు జరుగవలసి యుండి సభ చేసుకొనుటకు అధికారులు సెలవియ్యనందున సభతేదీలు ముందుకు వాయిదావేయబడెను- ... ...

యుద్ధభీతిచే వాన్ప్రాంతాలనుండి పారిపోయివచ్చినవారిలో ౩౦తలు మంది హైదరాబాదు రాష్ట్రములో తలదాచుకొన్నారని దక్కన్ న్యూసు అంచనావేసినది- ... ...

ఆఖిలభారతనిజాముకాలేజ్ విద్యామహాసభాధినిత్యము ఉస్మానియా హాలు పొందుగా సహించుచున్నారు- ... ...

ఉస్మానియా, మహబూబ్, నిజాం కాలేజీలలోని వ్యాపారులుగురుస్తాలు ఎక్కువతేశాలివ్వవలెనని గతవారంసభచేసి తీర్మానించిరి-

---

మోటారుముందు అడ్డంపండుకొన్నారు

రాయచూరు జిల్లాలోని కప్పగి తాలూకాలోనికొన్నిగ్రామాలవారు కుటుంబాలతో ఖర్చు మాలావంటికి శిస్తు చెల్లించలేక మాఫీచేయండి మహాప్రభో అని దీనంగా ప్రార్థించుచుండగా రాయచూరు తాలూకాదారుగారి కారుచేమోటారుముందు సాష్టాంగ దండప్రణామాచరించి అడ్డం పండుకొన్నారు. శ్రీ తాలూకాదారుగారు అంగారు మోటారును ఆపి తమసేవకు అవసరమగుదర్ఖాస్తు అనుకూలించెదమనిహామీ మనుకు సూచించినారు- [రయ్యత్]

హైదరాబాదు నగరంలో ముస్లిం వ్యాపారి సమాస్తాలసంఘ మొకటి ఏర్పడనున్నది-

దక్కన్‌క్రానికల్

సికింద్రాబాదునుండి శ్రీయుత బి-రామానుజాచార్య బి-ఏ-బి-ఎల్- గారి సంపాదకత్వములో దక్కన్ క్రానికల్ వారపత్రిక వెలువడుచుండెను- ౧౫వతేది ౧౯౪౩ నాటినుండి ఇంగ్లీషు దినపత్రిక ప్రారంభమైనది- పత్రికకు అప్పుడే మంచి వలుకుబడికలిగియున్నట్లు కనబడుచుండునుగా కనబడుచున్నది-మాకు ౩ిన ఆవరణపత్రిక పంపబడినది-పత్రికోద్దేశముల ముఖ్యసుచిరముల తెలియరాలేదుకాని అనివనమున ఏమియు చెప్పజాలము- గోలకొండపత్రిక పైజాలో ఉద్భవము మాకు చెప్పిన ప్రణికలో మున్నది-స్థానికవార్తలు యుద్ధవార్తలు హిందూదేశవార్తలు జిల్లావార్తలు బాగుగా ప్రకటించునారు- కాంగ్రెసు కరువు విపరీతమైన ధరలందేమొ యీకాలములో ఈవినపత్రిక వెలువడుటయు వానికి యాజమానులుచాలా కొద్దిగానే యుండుటయు ముఖ్యముగా గమనింపదగినది-నెలచందా సాధారణ౧-౮-౦ రూ॥ మాత్రమే-సంపాదకుల పంచిసమర్థులైనవారు-పత్రిక సర్వరాజ్యములో గట్టిఅనుభవము కలవారు-అంగ్లభాషలో దిట్టలు-ఈ నూతనపత్రికకు శక్తికి కావలె రంజకమునకు ఏమియు లోటుండదు- దీనికి చిరాయువిచ్చి మనసార కోరుచున్నాము-

పొన్నకంటి వెంకట రామారెడ్డి వధ

పొన్నకంటి వెంకట రామారెడ్డి కేశసముద్ర ఆకేశారి వివాహం మహబూబుబాదు తాలూకాలోని పొన్నకల్లుగ్రామం. వీరు కిష్టాపేటతాలూకాలోని మరుగల్లు అనే ముల్కాగ్రామంలోముఖ్యదారుపన్నేన ముఖ్యాగా చాలా రోజులనుండి పనిచేస్తూ ఉండినారు. ముత్తిరాజు చెన్నారెడ్డి అనేవాండని వాడు పనిపోయి ౪-౫ ఏండ్లయ్యెను. అప్పటినుండి అతని కార్యపక్షాన ఈ వెంకటరామారెడ్డి పనిచేయుచుండెను- వీరికి రైతులకును చాలాకాలమునుండి వివాదముండెను. అందుచేత ముల్కాపని కడలంగొన్నను తేలిందుకోకయు ఏర్పాటైనను అలాగేపని చేస్తే పనిచేయుచుండిరి. ౧౦ డిశంబరు సాయంకాలము మరుగల్లులో వీరు ఒకరిద్దరు అధికారులతోమాట్లాడి తిరుయింటికి వచ్చుచుండగా చీకటిలో ఆయుధాలతో ఉండవచ్చును గొడ్డళ్లతో అతన్ని నరికి చంపివేసినారు- మరునాడు పోలీసువారు వచ్చి విచారణచేసినారు-ఇప్పటికి హంతకులలో ఇద్దరు పట్టుకొనబడినారని వినవచ్చుచున్నది-

(ఓ-ఎం)

క్యారికేచర్

(అనగా విషయమును అసంబద్ధముగా చూపించుట)

మ-ఘ-వ-నిజాం ప్రభుత్వగారిట్లు ఒక దివసరికతో వ్రాసినారు- "పశ్చిమ దేశాలలో ఇదొక ప్రత్యేకకళ- దీనిని విశ్వోదాత్తకళ ఇతరములతో పోల్చరాదు-ఇట్టిచిత్రంగ్రాయువారి స్వభావము నిరపేక్షమై యుండవలెను- ఇతరుల అభిమానమునకు కారణము కాకూడదు-

రూప్యదేశాలలోని హాస్యము దీనికిభిన్నము గాకున్నది ఇచ్చటివారుబకవిధముగా దీనినిచూపిం గాభావింపరు-ఇట్లు పట్టుము ప్రాయమునకల్లు విద్యార్థిశక్తిశ్యముకకుగాని "హాస్యము"ను గాని నష్టంకలుగదు-వారు దానిని అతికు చెప్పుచుందురు-ప్రాశ్చాత్యుల మంచితనంలో ప్రాశ్చాత్య కళంటే కాదు అల్పేతదేయుంగదురు"

దేశములో అల్లరులు

బాంబులతో విధ్వంసచర్యలు

[ఏ-పి-మరియు యు-పి-]

అహమ్మదాబాదు, డిశంబరు ౨౮

అహమ్మదాబాదు ఫోల్కా రైలుకాట వద్ద మార్గంలో వ్యాస్టేషనుకు ఎవరో నిప్పంటించిరి-టిక్కెట్లుమ్మరిక, కొన్నికొద్దలను ధ్వంసమయినవి.

నిన్నఉదయమ సారంగపూరు ప్రత్తిమిల్లులో అగ్నిప్రమాదము మరల జరిగెను-మూడుగంటలకుగాని దానిని వల్లార్పలేకపోయిరి-ఈ అగ్నిప్రమాదానికి ౧౨ గంటలముందు మరొక అగ్నిప్రమాదము ఇదేమిల్లులో జరిగియుండెను. రెండుసారులును కలిపి రూ ౩౦౦౦౦ల నష్టమైనట్లు అంచనావేయబడినది-

ఆటో అసుగ్రామంలో కల్లుదుకాణమునకును బడిపోయినట్లు ఖలాల్పూరునుండి సమాచారము తెలిసినది-

పాట్నా, డిశంబరు ౨౮

"పైగా బర్గాలకు జనవార్తలు పండితుని రాజ్" "మాల్ కాలంలో పొక్కస్థితి" అను రెండుఫిలిములు వీనాను రాష్ట్రమంతటను ప్రభుత్వావాదములేని ఫిలిములని బీహారుప్రభుత్వము వారు నేడు ఒక ప్రకటనలో తెలిపినారు.

మదరాసు డిశంబరు ౨౮

వడవన్నూరు గ్రామములో సబ్‌రిజిస్ట్రారుగారిఆఫీసు తగులబెట్టబడినందల్ల దానికొద్దిలో కొంతభాగము తగులబడిపోయినట్లు తాలూకానుండి ఇక్కడికి సమాచారము తెలిసినది-

పూనా, డిశంబరు ౨౯

కాదాలంకారేవలో పైన్యధనమ్ము కొంపొందులో కనిపించిన ఒక బాటుకొందును అక్కడి మాలికాక గా అది ప్రేలెనట- మాలికి గాయములయ్యెను-

శివాజీపేటలో బాబురావు మహాశక్ గారి యింటిలో మరొకప్రేలుడు జరిగినదట-బాలికల్లు ఒకనికి గాయములయినవట-

దక్కా, డిశంబరు ౨౯

మంగళవారమురాత్రి బారందిరా పోలీసు స్టేషనుపై ఒకబాటుబాంబు వేయబడెను- అది పెద్దధ్వనితో ప్రేలెను-కాని ఎవరికిని దెబ్బలు తగులలేదు- నష్టమేదియులేదు-

అహమ్మదాబాదు, డిశంబరు ౨౯

నేడు రాయపూరులో ఒకబాంబు ప్రేలెను ఫులోనిబారలు రాళ్లురువ్వుటచే పోలీసులు తుపాకులను ప్రేల్చిరి-అందువలన ఒకనికిగాయమయ్యెను-మరొకచోట రువ్వినరాళ్ళవలన ఒక పోలీసువానికి గాయమయ్యెను-మరిరెండుచోట్ల కూడ పోలీసులపై కాల్పులుజరుపబడినవిగాని ఎవరికి గాయములుకాలేదు-

శనివారమురాత్రి నగరములో మూడు బట్టమిల్లులలో అగ్నిప్రమాదములు జరిగినవి- ఫైర్ బ్రిగేడులు వచ్చినవి-ఒకచోట మంటలను ఒకగంటలో చల్లార్చగలిగిరి- రెండవచోట రెండుగంటలవరకు చల్లార్చలేకపోయిరి-మూడవచోట మూడుగంటలు పట్టెను-

షోలాపూర్ [గష్టాం] డిశం. బరు ౨౯

పోయినవారము పురాణీయూడెం హైస్కూలు వెలుపల హైస్కూలు పిక్టాట్ హైస్కూలు తగులబెట్టబడినవి-ఇవన్నియు కొగాప్పుజిల్లాలో ప్రభుత్వమువారి ప్రత్యక్షపోషణమునపొందుచున్న విద్యాసంస్థలు ముక్కోద్ధరణములు బాటిలో అక్కి బాల నష్టమైనదట- ఈ సందర్భములో కొందరు అనుమానముపై అరెస్టు చేయబడినారు-

ఈనెల ప్రారంభములో జిల్లాలోకేర్వల్ చోట్లలో తుపాకులు ౧౩ దొంగిలింపబడినవి అదొంగిలింపబడిన తుపాకుల పతా ఇంతవరకు తెలియలేదు- తెరాగిశేషములో పిల్లాట్-దమోదర ఖిల్లెలమార్గమున పోవుచుండినఒకనివద్ద ఒక పిస్తోలు అతని పక్కచుట్టలో దొరికినది; అక్కడి పోలీసులు సోదాచేసినపుడు చిక్కినది-

అహమ్మదాబాదు డిశంబరు ౨౯

కొయురాంపల్లెలో ఖ్రముల్లో ఒక పోలీసు చౌకివద్ద ఒకబాంబు ప్రేలినది-ఒకపోలీసువానికి గాయమయ్యెను- రాత్రి నుండి అరెస్టు చేయబడిరి-

పూనా, డిశంబరు ౨౯

అహ్మదునగరులో ఒక సినిమాహాలు ప్రదర్శనమధ్యమున విశ్రాంతికాలములో ప్రధాన ద్వారమువద్ద ఒక బాంబు ప్రేలుటచే అనేకులకు గాయములకలిగి చాలామంది గాయాలతో వచ్చిరని సమాచారము వచ్చినది-

కొల్హాపూరునుండి వచ్చిన ఒక సమాచారము వలన గాజుల్లాకోట్లో ఒకచోట బాంబు ప్రేలుటవలన కిటికీ అద్దములు పగిలినవి- కాని ఎవరికిని గాయములు కాలేదు- పోలీసులు విచారణ చేయుచున్నారు-

పాకిస్థానును ఒంటరిగనైన ప్రతిఘటించవలెను.

హిందూమహాసభకు సావర్కరుగారి ప్రబోధము

కాన్పూరులో డిసెంబరు ౨౮వ తేదీన అఖిలభారత హిందూమహాసభయొక్క ౨౮వ సమావేశము శ్రీయుత వి. డి. సావర్కరుగారి అధ్యక్షతలో ప్రారంభమయ్యెను. శ్రీయుత వి. డి. సావర్కరుగారు యిచ్చినఉపన్యాసములో ఈక్రింది ముఖ్యభాగములు గమనించదగియున్నవి:—

కాన్పూరులో డిసెంబరు ౨౮వ తేదినఅఖిల భారత హిందూ మహాసభయొక్క ౨౮వ సమావేశము శ్రీయుత వి డి సావర్కరుగారి అధ్యక్షతలో ప్రారంభమయ్యెను. శ్రీయుత సావర్కరుగారు యిచ్చిన ఉపన్యాసములో ఈక్రింది ముఖ్యభాగములు గమనించదగి యున్నవి:—

పాకిస్థాను సిద్ధాంత ఖండన

సావర్కరుగారి అధ్యక్షోపన్యాసములో ఈక్రిందివి ముఖ్యభాగములు:—

"భారత ముస్లింలీగువారు కోరుచున్న పాకిస్థాను విధానమునకు భారత హిందూమహాసభవారెన్నటికినీ సమ్మతించజాలరు.

"సర్ స్టాఫర్డు క్రిప్సు గారు ఇండియాకు వచ్చినప్పుడే మొదటిసారిగ పాకిస్థాను సూత్రమును బ్రిటిష్ ప్రభుత్వము అంగీకరించినట్లు తెలిసినది. భారతదేశపు యూనియనునుండి విడిపోవుటకు రాష్ట్రములకు హక్కుకలదని ఆ విధానములో నున్నది. అందువలననే మహాసభవారా విధానమును పూర్తిగా తిరస్కరించిరి. తాము యూనియనునుండి విడిపోవలెనని కోరుటకు ఏరాష్ట్రమునకును స్వయం నిర్ణయాధికారముండకూడదను విషయమును కాంగ్రెసు మొదలైనవారికి మహాసభవారు పరోక్షముగా నచ్చచెప్పిరి. దీనిని మహాసభవారెన్నటికిని అంగీకరించరు. ఇది నిశ్చయము.

"పాకిస్థానును గురించి ముస్లింలీగువారు పట్టుబట్టినయెడల దానిని ప్రతిఘటించుటకు తగ్గ శక్తిని మహాసభవారొక్కరే వహించవలసి యుండును. ఇట్టి పరిస్థితి కలిగినయెడల మహాసభ వారొక్కరును తెలుసుకొనుట, హిందువులలో కాంగ్రెసువారితో సంబంధముగలిగి కపట జాతీయతను ఆరాధించుచున్న వారు ఈ విషయములో మనకెట్టి సహాయమును చేయరు. పైగా సంపూర్ణముగా పాకిస్థాను కంగీకరించెదరు. ఈరీతిగా వీరు మనకు గొప్ప అపకారముకూడ చేసెదరు. హిందువులుకూడ పాకిస్థాను కంగీకరించి రని దురభిప్రాయము విదేశీయులకు మనదేశమునకు కలుగును. కనుక, అత్యధిక సంఖ్యాకులైన హిందువులను మనము మహాసభలో చేర్చి దీనిని బలము చాల అధికమగునట్లు చేయవలెను.

అఖండ హిందూస్థానమే మన ఆశయము. భారతజాతికి శ్రేయస్కరముగాని విధ్వంసక హిందూమహాసభవారొక్కటే. అఖండభారతమును మరి ఏవిధముగనైనను కాపాడరు. భారతదేశమును విభజించినయెడల మనదేశమునకు స్వాతంత్ర్యము లభించినను నిష్ఫలమే. అఖండ భారతదేశమును, అఖండభారతజాతియొక్క ముఖ్యసూత్రములో అనేకవారి పరిపాలనమును మనము కోరకున్నను అది రెండవ మహాయుద్ధముకంటె ఘోరమైనది. పాకిస్థాను గూడ మహత్తైన పదవుల్లు—మనదేశములో బ్రిటిషువారి పరిపాలనము జరుగుచున్నను స్వాతంత్ర్యమునకై పోరాడుటకు మనకుగల హక్కు వదలుకొనక అట్టి పాకిస్థానుకు ప్రతికూలముగా పోరాడుటకు మనకుగల హక్కు వదలుకొనరాదు. మనము దేశద్రోహులముకాకూడదు. మన అంతరాత్మలను చంపుకొని మనము ఇతర విధానములకు అంగీకరించువారిలో సంతకముల చేయకూడదు—మాటిచ్చిన స్థానము ఉండవలెను. ఆ రీతివిధమైన సూచనలిప్పుడు ఇక్కడ వాదనలు చేయుచున్న వారికి సంగాయముతో, పిటిషనులతో కొండ ఊరేగింపులు చేయుచున్నారు—వీటికి మనము లొంగకుండ నుండగలిగినయెడల త్వరలోనే మన పటాలకు చిరకాలమునకు మనదేశము అఖండ భారతదేశముగా నిలిచియుండును.

సరిహద్దురాష్ట్రములకు విడిపోవు హక్కువలన అనర్థము

ముస్లిములు అధిక సంఖ్యాకులై యున్న సరిహద్దురాష్ట్రము, పంజాబు మొదలైన కొన్ని రాష్ట్రములలో మాత్రమే పాకిస్థాను ఏర్పడునుగనుక దీనికంగీకరించుటవలన నష్టము కలుగదని కొందరనుచున్నారు—దీనిలో సైనికసంబంధమైన సమస్యలు చాలయిమిడియున్నవి. గమనించవలసిన వీరు మరచినారు—ఇది మన దేశమునకు ముఖ్యమైన సరిహద్దురాష్ట్రములు గనుక ఇవి భారతప్రభుత్వమువారి అధికారము నకు లోబడియుండవలెను. భారతదేశమునకు కటకము ముసల్మానుల నిరంకుశపరిపాలనము చేర్పరచవలెనని చిరకాలమునుండి కోరుచున్న ముసల్మానులకు వీటిని యిచ్చివేయుట ఆత్మహత్య చేసుకొనుటవంటిదే. ఈరీతిగా యేదేశమువారైన చేయుదురా?

సరిహద్దురాష్ట్రములకు సంపూర్ణ స్వాతంత్ర్యము లభించినచో అచటనున్న పఠానులు వెంటనే యిండియాసరిహద్దులలో నిరంతరమును తిరుగుబాటు చేయుచున్న స్వజాతీయులతో చేరెదరు—వీరు తేలికగానే అఖండ పఠాను స్థానము ఏర్పరచెదరు—

"భారతదేశములో అందరము కలసి ఒక్కమాటగా అడిగినచో ఇక్కడినుంచి వెడలిపోవుదమని ఇంగ్లాండువారు కనిపెట్టుకొని యున్నారనుకొనట తెలివితక్కువ— కాంగ్రెసు, హిందూమహాసభ, ముస్లింలీగు—అన్నియు కలిసి కోట్ల కొలది భారతీయ పౌరులందరి పక్షమున గల విజ్ఞప్తిపత్రమును చూపి స్వాతంత్ర్యము నడిగినను అడిగినంతమాత్రమున బ్రిటను దానినొసగదని చేను గట్టిగా చెప్పగలను—ప్రపంచములో దేనిని గాని కాంగ్రెసు, ముస్లింలీగు కలసి ఒక్కమాటగా అడిగినచో దానిని నిరాకరించలేరను అంధ విశ్వాసమువల్లనే ముస్లింలీగుయొక్క విలువను వాస్తవముగ ఉన్నదానికంటె ఎంతో ఎక్కువగ భావించుట జరిగినది—లీగు కాంగ్రెసుతో చేరి భారతదేశమంతయు ఐకమత్యముతో ఒక్కమాటగా తన కోర్కెను ఇంగ్లాండుకు తెలిపినను, బ్రిటను "మంచిది! అట్లా కానీ! మీకు మీ రడిగినవిధము ఆశ్చర్యకరమైనది—హిందువులు,ముసల్మానులు అందరునుకలిసి ఒక్కమాటగా స్వాతంత్ర్యము కావలెనని కోరుచున్నారు— కాని మీకందరికి ఐకమత్యమున్నను మీకింకను అనుభవములేదు—మీరు నిరాయుధులుగనుక ఆత్మరక్షణ చేసికొనలేరు—మరుని దండయాత్రనుండి మిమ్ములను రక్షించుటకై బ్రిటను ఇంకను మీపై పరిపాలన చేయుచునే యుండవలెను—

"ఇతర దేశాలలోవలెనే హిందూస్థానము లోను హిందువులు మిక్కిలి అధిక సంఖ్యాకులు కాబట్టి అసలు జాతివారే యగుదురు— ముసల్మానులు ఒక తెగమాత్రమే—ఎట్లనగా ఇతరము లైన తెగలవలెనే వారలు అల్పసంఖ్యాకులు— దీనిని కాదనుటలేదు—అందువల్లవారలు భారతదేశములోని ఇతరులైన అల్పసంఖ్యాకులవలె ప్రభుత్వమునుండి రక్షణతో తృప్తిపడియుండవలెను అనుమానముతోనే తృప్తిపడి యుండవలెను— భారతదేశములోని ఏఅల్పసంఖ్యాకులు గాని కేంద్ర ప్రభుత్వములోగాని, రాష్ట్రీయ ప్రభుత్వములోగాని వేరుగనుండు హిందూస్థానముయొక్క ఐకమత్యమునే భంగము చేయగోరినచో అట్టివానిని ఎంతమాత్రము సమ్మతించము—ఏరాష్ట్రముగాని కామరాష్ట్రము కాబట్టి కేంద్రమునుండు హిందూస్థాన రాజ్యమునుండి తనయిష్టప్రకారము విడిపోవుట అనుచో, విడిపోవుటను— హిందూస్థానము తనయొక్క జాతిగా స్వయంనిర్ణయప్రహక్కు గలిగియుండును—కాని రాష్ట్రము గాని, జిల్లాగాని, తాలూకాగాని హిందూస్థానపు కేంద్రప్రభుత్వముయొక్క సంకల్పమునకువిరుద్ధముగా పోవుటకు హక్కులేదు—బ్యాయముగా మేము మాట యివ్వగలిగిన దంతయువిధముగా భారతదేశపుపౌరులకందరిని ఒక్కొక్కనికి ఒక్కొక్క ఓటుమాత్రమే, లేదా అది ముసల్మానులకు సంతృప్తికరముకాక పోయినచో ఈవిషయమై ఇక్కడ ఇంతకుమించి ఏజాతివారికి అజాతిలోనిజనసంఖ్య మొత్తముకంటె నిర్ణయించుట—స్వీయమునైనవ్యర్థమునకు రక్షణ మనకు తెలుపు సౌకర్యముకు కాని అఖండభారతజాతికి లోబడియుండవలెనని స్పష్టముగ చెప్పినట్టివారికి, క్రైస్తవులు మున్నగు అల్పసంఖ్యాకవర్గముల హిందువులపక్షమున కేవలకాడి భారతదేశ స్వాతంత్ర్యమునకై కృషిచేయగలరని మాకు నమ్మకము కలదు—

"ఇక్కడ అల్పసంఖ్యాకులలో వైన హరిజనులైనవే భారతజాతిలో ముసల్మానులను లోబడియుండుట నారలక్షణము— కానిముసల్మానులు కపటజాతీయవాదికాంగ్రెసువారు పొందుచుండుటమాని ఒకే హిందువుల సభాధికారి కోర వడసి, పాకిస్థాన,శేర రాష్ట్రములకు స్వయం నిర్ణయాధికారముకావలెనని తమదేశద్రోహమును కోరకమునుపే, హిందూసంఘటనాభినివేశము మహాసభ ఈహిందూమహాసభకు నేనుబలపరుచు సిద్ధాంతము నిట్లుభావించుచున్నాను—"మరియుహిందూ మహాసభయొక్కముఖ్యోద్దేశము హిందువులనందరిని మాతోకలిసికొనుట, మీరుకానిచో మీరులేకుండా, మీరు ప్రతిఘటించుచో మిమ్ములను ప్రతిఘటించి యైనను, భారతదేశస్వాతంత్ర్యమును సాధించుటకును. హిందూస్థానముయొక్క ఐకమత్యమును రక్షించుటకును పోరాడెదము— హిందూస్థానము సింధునదినుండిసముద్రమువరకు మహాశక్తివంతమైన అఖండరాజ్యముగ నుండవలెను నుండగలదు— దానిని చీలికలుచేయుటకు ఎవరైనను చేయు ప్రయత్నమును దేశద్రోహముగ భావించి, నిర్మూలించవలెను..."

"హిందువులు సాధ్యమైనంత ఎక్కువమంది సేనలోను, నౌకాదళములోను, వైమానికదళములోను, మందుగుండుసామగ్రి చేయు కర్మాగారములలోను చేరవలెను—ఈవిషయములో హిందూమహాసభవారి కృషివలన సేనలో ఇప్పుడు ఇదివరకుకంటె హిందువులు చాల సేనలలోఇదివరకు ఎక్కువమంది హిందువులను చేర్పించుటకై హిందూమహాసభ శాఖలను భారతదేశమంతటను స్థాపించవలెను, కృషికృత్యములవలన కలకత్తాలో హిందూయువకులు ఇదివరకే గొప్ప సైనిక కారణములను సంపాదించి సేనలో చాల ప్రాముఖ్యమును ప్రతిష్ఠను సంపాదించి ఆధునిక యుద్ధపద్ధతులను నేర్చుకొనుచున్నారు— ఇప్పుడు సేనలో చేరి పని చేయుచున్న ప్రతిసైనికుడును సైనికాధికారియు తమజాతికి భక్తితోసేవ చేయుచున్నవారైయున్నారు- మనదేశమును వెంటనే రక్షించుకొనవలసిన అవసరమునకై మనము బ్రిటిషు సేనలతో కలిసి పోరాడుట మనవిధి యగుచున్నది—

"అన్ని ఎన్నికలలోను హిందువులందరును హిందూమహాసభ నియమించిన అభ్యర్థులకే ఓటువేయవలెను—దేశములో అన్ని తాలూకాలలోను గ్రామాలలోను హిందూమహాసభశాఖలను ఏర్పాటు చేయవలెను—హిందువులు అస్పృశ్యతాచారమును నిర్మూలించవలెను— అయిదేండ్లకాలములో మన హిందూదేశములో అస్పృశ్యతాచారము లేకుండ చేసినచో, ఆ నిమ్నవర్గముల గొప్పజయమును పొందినట్లేయగును —

ప్రకటన

ఇందుమూలమున సమస్తజనులకు తెలియచేయడ మేమనగా ఈపూర్వము నాపరస్తుడైన బిచరు రాజయ్య, రెడ్డి అండ్ కో, గోపాలపురమువారి ఔషధములను విక్రయించుటకు, కొద్దికాలము ఏజంటుగా పనిచేసినాడు. సుమారు రెండునం వత్సరములక్రితమే, అతనిని మా కంపెనీ ఏజంటుపదవినుండి తొలగించినాము, తానులమ్మిన ఔషధములకు కంపెనీవారు ఏమాత్రము బాధ్యులుకారు. మా బ్రాంచిఆఫీసును 3560 కింగ్సువే, సికింద్రాబాదులో స్థాపించినాము. పలయువారు పదరుబ్రాంచికి స్వయముగా వచ్చిగాని ఉత్తరములద్వారాగాని మామందులను బడయగలరు:

ఇట్లు,

రెడ్డి అండ్ కో (రిజిస్టరు)

గోపాలపురం, [తూ. గోదావరిజిల్లా]

గోలకొండ గ్రంథాలయము

ఆంధ్ర దేశ గ్రంథాలయ మహాసభ

[illegible]

అయ్యంకి వెంకట రమణయ్యగారి

సన్మానపంచిక

[illegible]

కన్నతల్లి

[illegible]

క్రమహా శివరాత్రి

[illegible]

జయంతిని

కవి తూటుకూరు సత్యనారాయణ రావుగారు ప్రకటించిన [illegible] ప్రకాశకులు ఆంధ్ర వాఙ్మయ సేవాసమితి, బూర్గంపాడు.

కవిను సరిస్థుల గ్రంథము చాలా ఆకర్షణీయముగా నున్నది. [illegible] ఇది చక్కని పాటకు మంచిభోజనమును అందించిన ఇదియే.

దివ్యవాణి

ప్రకాశకులు దివ్యవాణిపత్రిక [illegible] వారు [illegible]

ఇందు రెండు చిన్నకథలు [illegible] చాలా బాగున్నది. [illegible]

చున్నది — [illegible] మార్గదర్శక [illegible] వారు.

జాగ్రత్తపడండి



హిస్టీరియా, మెన్సెస్, మరియు పాము [illegible] ప్రొ॥ రహమత్ గారు, [illegible] బాలామతి, మూర్ఛ, భూతములు, పిశాచములు మరియు [illegible] దూరము చేయగలరు. [illegible] చికిత్స చేయబడును. [illegible] వివాహానంతరము జీవితము [illegible] అనుభవము, వ్యాపారము [illegible] ప్రయాణము, వ్యాధులు, ఆరోగ్యము, విరాసత్, పెండ్లి, గృహము, ఆస్తి [illegible] ధనము, మొదలైనవిషయములన్నియు [illegible] చెప్పబడును. ప్రొ॥ రహమత్ గారి [illegible]

[illegible] మహబూబ్ మెహిందీ ఎదురుగా [illegible] ఇల్లు నం ౧౩౬ [illegible] హైదరాబాదు

Khan and sons

హిందువుల పండుగలు

వెల రు. 1-0-0

వలయువారు గోలకొండపత్రికకు వ్రాయండి

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1946 సంవత్సరపు 3 o/o డిబెంచరు బాండ్లు గలవారికి

సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకనోటీసు.

(1) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి 1946 సంవత్సరపు 3o/o డిబెంచరు బాండ్లు ప్రకటింపబడిన షరతుల ప్రకారము [illegible].

(2) బాండ్లుగలవారు దరఖాస్తు చేసినయెడల [illegible] రు. 100 లకు [illegible] దరఖాస్తులు తీసికొనబడును.

(3) [illegible] ప్రతి 5 [illegible]

(4) [illegible] 2 1/2 [illegible]

(5) [illegible]

(6) [illegible] 2 1/2 [illegible]

(7) [illegible]

హైదరాబాదు—దక్కన్ } [illegible]

[illegible] కె. జె.. వికాజీ

కాశీయాత్ర చరిత్రలో హైదరాబాదు రాష్ట్రము

క్రీ-శ-౧౮౩౦లో అనగా ౧౧౩ ఏండ్ల క్రిందట మద్రాసులో ఉన్న తోద్యోగములో నుండి ఏనుగుల వీరాస్వామియను బ్రాహ్మణుడు వృద్ధుడై ఆకాలములో కాశీయాత్రపల్లకీలలో చేసినారు. ఒక సంవత్సరము పైగా సంచారం చేసినారు- మద్రాసునుండి బయలుదేరి తిరుపతి, కడప, హైదరాబాదు, నిర్మల, నాగపూరు, జబల్‌పూరు మీదుగా కాశీ చేరినారు- అక్కడి నుండి పట్నా, గయా, కలకత్తా, జగన్నాథపురం, శ్రీకాకుళం, రాజమండ్రి, మచిలీబందరు, నెల్లూరు, తిరువళ్ళూరు మీదుగా తిరిగి మద్రాసు చేరినారు- [illegible] ఇంగ్లీషులో [illegible] దినచర్యను [illegible] (వ్రాసి) [illegible] తెలుగు భాషలో [illegible] దినచర్యలో వ్రాసిన [illegible] మద్రాసులో అనగా ౧౦౦ ఏండ్ల క్రిందట [illegible] కృతి [illegible] ప్రచురించినారు.

ఏనుగుల వీరాస్వామి కాశీయాత్ర చరిత్ర క్రీ.శ ౧౮౩౮లో ముద్రితమయ్యెను- అనగా తెలుగులోని ఆదిముద్రిత గ్రంథాలలో ఆదిగ్రంథాలైన బైబిల్‌తో పాటు ఈ కాశీయాత్ర ప్రధానమైనది- [illegible] ౧౮౬౯లో ముద్రితమయ్యెను- [illegible] శ్రీ కోమర్రాజు వెంకటలక్ష్మణరావుగారు [illegible] శ్రీ దిగవల్లి వెంకటశివరావుగారు [illegible] తెలుగు [illegible] కాశీయాత్రచరిత్రయే ఆధారం- తెలుగు భాషలో [illegible] గ్రంథము [illegible] ఒక మంచి తెలుగు వచన [illegible] గ్రంథము [illegible] వీరాస్వామి [illegible] శ్రీ [illegible] ఈ గ్రంథమునకు [illegible] ముఖ్యాభిమానులు [illegible]

[illegible] ఈ గ్రంథము [illegible] విద్యార్థులు చదువదగినది. [illegible] అలవాట్లు, [illegible] ఇందువలన [illegible] భారతదేశస్థితి [illegible] ఈ గ్రంథము [illegible]

గ్రంథములోని శైలి, గ్రంథకర్త భావములు [illegible] తెలుసుకొనుటకై హైదరాబాదు రాష్ట్రము వారికి తన రాష్ట్రము ౧౧౩ ఏండ్ల క్రిందట [illegible] ఈ కాశీయాత్రచరిత్రనుండి ముందుపత్రికలలో కొన్ని భాగములు ఉద్ధృతమై ముద్రింపబడును-

గో-స-సం]

ఇండియానుండి బెల్జియంకాంగో కోరే వస్తువులు

బెల్జియంకాంగోవారు ఇండియానుండి [illegible] పెట్టెలు మొదలు గుడ్డ వస్తువులను [illegible] వస్తువులను తెప్పించుకొనదలచినారు [illegible] ఇండియానుండి [illegible] సంబంధమైనవి [illegible] ఇండియానుండి తెప్పించుకొను విషయమై [illegible] బెల్జియంకాంగోనుండి అధికారులు కొందరు [illegible] ఇండియాకు త్వరలో రానున్నారట-

భారతదేశములో ప్రతిష్టంభనము

హైద్రాబాదు బ్రిటిషు శాంతిసమితి విజ్ఞప్తి

లండనులో [illegible] [బ్రిటిషు శాంతిసమితి] [illegible] భారతదేశ [illegible] ఇండియాలో ఉన్న ప్రతిష్టంభనము తొలగించుటకై మరొకప్రయత్నము చేయవలసినదని ఒక విజ్ఞప్తిని చేసినారు-

ఇండియానుగురించి స్మట్సుగారు

దక్షిణాఫ్రికా ప్రధానమంత్రియగు స్మట్సుగారు [illegible] "లైఫ్" అను మాసపత్రికలో వ్రాసిన ఒక వ్యాసములో ఇట్లు అనుచున్నారు-

"[illegible] భారతదేశము [illegible] [illegible] స్వాతంత్ర్యము [illegible] యుద్ధములో [illegible] భారతదేశమునకు స్వాతంత్ర్యము [illegible] ప్రపంచములో [illegible]

వివిధభాషలు

[illegible]

అనవసరంగా ఒక భాషమాట [illegible] ఉర్దూ [illegible] అరబీ ఫార్సీ [illegible] ఇంగ్లీషు భాష [illegible] గ్రంథముల [illegible]

౫౦౦౦ రూ॥ ఇనాం

[illegible] ఇండియాలో [illegible] ఇనాం [illegible]

ఖాక్సారులపై నిషేధము తొలగించుట

ఇండియా ప్రభుత్వమువారికోరికపై ఇండియాలోని రాష్ట్రీయప్రభుత్వములు [illegible] ఖాక్సారులపై [illegible] ఇండియా ప్రభుత్వము [illegible] రాష్ట్రప్రభుత్వములు [illegible] నిషేధము [illegible] ఇండియా ప్రభుత్వము [illegible] నిషేధము తొలగించుటకు సిద్ధపడినారు- [illegible] అల్లామామష్రిఖీ [illegible] నిషేధము తొలగించబడినది.

అల్లామామష్రిఖీగారు దేశమంతటను ఖాక్సారు [illegible] ఒక ప్రకటనలో [illegible] ఖాక్సారు [illegible] ఇండియాలోని [illegible] తెలిపినారు-

హోమియోపతిక్
మరియు
బయోకెమిక్ ఔషధాలు

కుటుంబ ఔషధముల పెట్టె, చిన్నతోలుచేతిపెట్టె మరియు జేబిసంచి- ఇదిగాక హోమియోపతిక్ మరియు బయోకెమిక్ యొక్క పుస్తకములు తెలుగుభాషలో మావద్ద దొరుకును.

హోనిమానిక్
హోమియోపతిక్ దవాఖానా
పాలర్ టాకీసు ఎదురుగా
హైద్రాబాదు. దక్కన్
(Khan & Sons)

ఆయుర్వేదము

దేశములో ఔషధములు సంగ్రహించుట చాలా కష్టముగా యుండెను. ఎందుకనగా ధరగల ఔషధములు మరియు కొద్ది ఖర్చులో ఓషధులచే ఔషధముల తయారు చేయబడినవి సంగ్రహణము మామూలీ పనికాదు. నగరములోని వైద్య మహాశయులు హైద్రాబాదు బయటి ఫార్మసీలనుండి ఔషధములు తెప్పించి రోగులకు అందిచ్చుచుండిరి. కాని ఇప్పుడు

వాసుదేవఆయుర్వేద ఫార్మసీ

స్థాపన అయినప్పటినుండి చాలా వెలగల ఔషధములు, భస్మములు, ద్రావకములు, మర్పితులు మొదలగునవి సులభముగా సంగ్రహించబడును.

మేనేజరు.
వాసుదేవ ఆయుర్వేద ఫార్మసీ, లిమిటెడ్
మహారాజ టిప్పాడీ, తారాబాస్ ఎదురుగా హైదరాబాదు. దక్కన్
(Khan & Sons)

కొలనుపాక జాగీరు రైతుల మొఱ

[స్వ-వి-] కొలనుపాక, [illegible] శ్రీనవాబు [illegible] జాగీరు [illegible] కొలనుపాక, [illegible] కండుకూరు, రఘునాథపురం, శ్రీనివాసపురం జాగీరు గ్రామాల రైతులు పంపుకొన్న విజ్ఞప్తిలో ఇట్లున్నది.

[illegible] కొలనుపాక జాగీరు [illegible] రైతులు [illegible] గ్రామాలయొక్క [illegible] జాగీరు [illegible] ప్రభుత్వము [illegible] రైతులకు [illegible] రైతులకు [illegible]

ప్రకటన

ఇందుమూలముగా సర్వజనులకు తెలియపరచడమేమనగా నాకు సంతానం లేనందువల్ల అమీనుపూరం జాగీరు వీరప్పజ్జన సెట్టిగారి తమ్ముణ్ణి శంకరప్పను నాయింటిలో నాజాయిదాదుకు మాలకుగ ఏర్పాటుచేసినాను అప్పటినుండి [illegible] సంవత్సరములనుండి నాయింటిలోనేయున్నాడు- [illegible] అప్పలవాని స్వాధీనములో యుంచి వేసినాను- నామరణాంతరం నాయొక్క జాములా ఆస్తికి అప్పలవాడే మాలకు కాగలడు- ఎవ్వరేని నా యొక్క ఆస్తికి బాధ్యులుండిన వారం రోజులలో నాతో కలసి మాట్లాడగలరు- అటుపిమ్మట ఎట్టివారికి ఏమి హక్కు ఉండజాలదు-

ఇట్లు
సిద్దప్ప వజ్జన శెట్టి
[illegible]

ప్రకటన

మింగాబాబు గడ్డం వేంకటనారసింహారెడ్డి దేశముఖు సా॥ చరకుపల్లి తా॥ నల్లగొండ

ఇందుమూలమున సమస్త జనులకు తెల్యపరచుట యేమనగా — నల్లగొండ తాలూకాలోచేరిన చరకుపల్లి గ్రామంలో నావద్ద సీతిలవ్వన్న అను [illegible] బాదావు (౫౦) సంవత్సరముల నుండి గుమాస్తాగాపనిచేయుచు సుమారు [౭-౮] మాసముల క్రిందట దురుద్దేశ్యముతో లెక్కలు వ తనవద్దనున్న డబ్బు మొదలగునవి ఏమియు యివ్వకుండ ఉద్యోగమునుండి తొలగిపోయినాడు. లెక్కప్రకారం తేలినడబ్బు వ కాయిదాలు మొదలగునవి తనవద్ద లోనున్నవి యివ్వగలందులకు అతనికి వేరే నోటీసు యివ్వనయినది. యిప్పుడు అతనికినాకు వుండే ద్వేషమునుబట్టి నన్ను నష్టపెట్టవలయుననే ఉద్దేశ్యముతో నాకు వ్యతిరేకముగా నాగ్రామాదులలోనుండు రైతులకు దుర్బోధలుచేసి తిరుగుబాటు ప్రయత్నము చేయుచున్నాడు కావున యిప్పటినుంచి అతడు నాపేరట వ్యవహారంచేసినను చెల్లనేరదు- నాపై హేలాటి బాధ్యత యుండబోదు- నాకువిరుద్ధముగా కోర్టులలో తనవాజ్మూలము మొదలగునవి దాఖలుచేసినను నాకు అతనికి యున్న బద్ధవైరముచే పగసాధించుటకే యని తెలసుకొనగలరు: పత్తు

ఇట్టు
గడ్డం వేంకటనారసింహారెడ్డి
దేశముఖు చరకుపల్లి

స. ఘ. ప. నిజాంసర్కారువారి

విద్యుచ్ఛక్తిశాఖ ప్రకటన

కజనుమ్మామర్లకు యిందుమూలమున తెలియజేయడ క్షేమమనగా, బిజలీరేట్ల లోను, మినహాయింపులలోను, 1 ఇస్ఫందియార్ 1352ఫ. (4 జనవరి 1943) తేదినుండి యీదిగువ మార్పులు అమలులోనికి తేబడును.

1. వంకా రేటు

సీలింగు పంకాకుగాని, టేబిలుపంకాకుగాని. యింటిదీపములవలెనే మినహాయింపు వరతులకులోబడి యూనిట్ ఒకటింటికి హాలీ ఆరుపైఅణాలధరయేర్పరచబడినది.

2. మినహాయింపు

ఇంటి దీపముల బిల్లు మొత్తమువకాలములో చెల్లించుటచే యింతవరకు యివ్వబడుచున్న మినహాయింపు యికముందు యూనిట్ ఒకటింటికి ఒక అణా నుంచి అర్ధణాకు తగ్గించబడును. ఈ తగ్గించబడిన మినహాయింపు రేటువంకాల నువయోగించువారికిగూడ వర్తించును. ఇతర మినహాయింపు వరతులు మామూలుగనే యుండును

28 డిసెంబరు 1942
24 బహమన్ 1352 ఫ

హాచ్. హాచ్. ఆరంస్ట్రాంగ్
డైరక్టర్

గ్రాఫ్‌లక్3 మాడల్ రేడియో
హీస్ మాస్టర్సు వాయిస్

[illegible] వాల్వులది
బ్యాండు (స్పీడులో ప్రాముఖ్యమున్నది
వేరే రేడియోలు కొను టకు
ముందు పీటిని చూడండి.
[illegible] వాల్వులది [illegible]
[illegible]
రేడియో రిపేరింగుపని చాలామంచిగా
సమయమునకు చేసియివ్వబడును

బి. జి. చిమల్గి
రేడియోడీలర్ అబిడురోడ్డు
చర్చి ఎదురుగా
బ్రాంచి— గాలిగూడ, చౌరస్తా
హైదరాబాదు దక్కన్.

క్షయం రోగులకు ప్రకటన

హకీం అలీఖాన్ సాహెబుగారు, ఖమ్మం లోకల్ ఫండ్ బంగ్లాలో యున్నారు. అవసరమున్న రోగులువచ్చి వరీక్షమరియుచికిత్సవలనలాభముపొందగలరు- ఇదివరకు చికిత్సవలనలాభములేక విసుగు చెందిన రోగులుకూడ ఈయుంచి తరుణమువలన లాభముపొందగలరు-

మేనేజరు: దవాఖానా [illegible] ముఖ్య [illegible] హైదరాబాదు.

స్వర్ణతాప్రం

[illegible] 1 [illegible] 1 [illegible] రు 50. [illegible]
వి. పి. 8 అ డా. రత్నం అండ్ సన్సు
మెడికల్ హాల్ 2020 [illegible] హైదరాబాదు

పేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, భిషగ్వర, [illegible] వాసుదేవశాస్త్రి విరచితము. [illegible] 5-0-0 [illegible] సరస్వతీ [illegible], రాజమండ్రి అని వ్రాసిన [illegible]

చందా వివరాలు
సంవత్సరము చందా 8 హాలీ రూపాయిలు
ఆరునెలలకు „ 4-8-0 „
(బ్రిటిషిండియాలో సంవత్సర చందా 8 కల్దారు)
విడిప్రతిక 0-1-9
పాతప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only popular paper that reaches the masses in the Dominions

Best Medium For Advertisement

Volu 17 — No 67 | Published on every Monday and Thursday — Hyderabad Dn | 4—1—1942

[౧౬ పేజీ తరువాయి]

[illegible]

రష్యా

[illegible]

తర్వాత సమాచారము

[illegible]

పసిఫిక్ ప్రదేశము

[illegible]

సాయిపాజ్ దీవుల ప్రదేశములో అమెరికాకున్న న్యూగార్జియాదీవులకెగ్గె యుద్ధ కౌకునందు విక్ [illegible]

లిబియా

లిబియా రంగమందు బ్రిటిషుసేనలు [illegible]

టూనిసియా

టూనిసియాలో [illegible]

[illegible]

ప్రకటన

వరంగల్ తాలూకా వరదన్న పేటతహ తులోయున్న దమ్మన్న పేట కాపురస్థులగు నాభర్త భాగవతుల కోటయ్య గారు — కులము బ్రాహ్మణులు వయస్సు సుమారు 75 సంవత్సరములు వృత్తి పురోహితము మరియు జిరాయతి — వృద్ధాప్యమువల్ల బేగాక చపలత్వము వల్లగూడ కొంతమందిదుర్బోధల వల్ల తమ స్థిరచరాస్తులను పాడుచేయుచున్నారు. ఈకారణమునయిందు మూలముగా అందరకు తెలియ చేయుట యేమనగా పైన చెప్పినవారియొక్క నాయకునారసులము నేనున్న నాపైనరు కూతురు కమలమ్మయు అంయున్నాము. కను నాయొక్క అనుమతిలేనిది ఎవరైనను పైన చెప్పినవారితో విక్రయము తాకట్టు మొదలగు వ్యవహారములు చేయకూడదు [illegible] ఎవరైన జరిపినచో [illegible]

ఇట్లు
భాగవతుల చల్లమ్మ
30 అపిూర్ద-53ఫ జౌజె- కోటయ్య

"ఇన్ ఖిలాబ్" దినపత్రిక అభిప్రాయము—

"'కబీర్ సాహెబ్' చిత్రముయొక్క గుణవిశేషములను ప్రశంసించుటకు పదములు చాలకున్నవి, పూర్తికథ, ఉత్తమమైన డైరక్షన్, మనోహరమైన చిత్రలేఖనము -హిందువులకు ముసల్మానులకు ఇది పునర్విజ్ఞానము చేయునది."

నేమం, తనభర్తయైన నైరో వెంట తనపుట్టింటినుండి వచ్చుచుండగా అడవిలో ఒక లేడి తనపిల్లకు పాలు త్రాగించుచుండగ చూచి "అహా! పిల్ల ఎంతఅందముగా యున్నదీ" అని అనెను: అంతలో దగ్గరనుండి "అమ్మా" అని ఒక పిల్లవాని ఏడ్పు వినవచ్చెను. నేమ చాలాసంతోషించి; దగ్గరకుపోయి పిల్లవానిని ఎత్తుకొని మువిద్దరూను వారికి సంతానములేనందున ఇంటికితెచ్చుకొని తమస్వపుత్రునివలె పోషించిరి ఆపిల్లవాడే "కబీర్ సాహెబ్"



యూనిటీ ప్రొడక్షన్ వారి కానుక.

★ కబీర్ సాహెబ్ ★

రమ్యమైన
★ వివాహము
దర్శకుడు:— రామేశ్వరశర్మ

నటీనటులు:— మెహతాబ్, పద్మాదేవి, జ్యోతిగుప్త, మహానూయా, రూపలేఖ మజహర్ ఖాన్, బిబిక్రిష్ణ, కబీరు, భారత్ భూషన్, మొదలగువారు.

★ నిషాత్ సినిమా
కాచిగూడ హైదరాబాదు

ప్రకటన మహకమ సజాయత్ అబ్కారీ వరంగల్.

[illegible]

మదద్గార్ నాజిం అబ్కారి.

హిందువుల పండుగలు

వెల రు. 1-0-0

వలయువారు గోలకొండపత్రికకు వ్రాయండి

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor: S. Prathap Reddy, B. A., B. L.